# రాష్ట్రస్థాయి గట్కా పోటీల్లో సిద్దిపేట క్రీడాకారుల సత్తా



2




# మనం మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 14 | అక్టోబర్ | 2026 పేజీలు: 6


# బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్.

*సంగారెడ్డి, అక్టోబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అన్ని జిల్లాలలో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్నినో ప్రభావాలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాల్లో చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.*

2



# అన్నపూర్ణాదేవిగా సాక్షాత్కరించిన అమ్మవారు

వర్గల్ అక్టోబర్ 13 (మనం న్యూస్): సిరులిచ్చే కల్పవల్లి అన్నపూర్ణాదేవిగా భక్తులకు సాక్షాత్కరించిన శ్రీ విద్యా సరస్వతి అమ్మవారు. వర్గల్ విద్యాధరక్షేత్రంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఆలయ వ్యవస్థాపక చైర్మన్ చంద్రశేఖర్ శర్మ సిద్ధాంతి కనుసంధానంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు మంగళవారం విద్యా సరస్వతి అమ్మవారు భక్తులకు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చి అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లను చేసి తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాదాలను అందజేశారు.



# దసరా వేడుకలకు రండి





- మాజీ మంత్రి హరీష్ రావుకు ఆహ్వానం

- ఆహ్వాన పత్రిక అందజేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి

అమీన్పూర్, అక్టోబర్ 13(మనం న్యూస్) : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని అమీన్పూర్ గ్రామ పరిధిలోని పెద్ద చెరువు వద్ద నిర్వహించనున్న రావణ దహన మహోత్సవానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

అమీన్పూర్ గ్రామ పెద్దలతో కలిసి పాండురంగారెడ్డి మాజీ మంత్రిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. పెద్ద చెరువు ప్రాంగణంలో తమ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించనున్న దసరా సంబరాలు, రావణ దహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు మాజీ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ కౌన్సిలర్ కృష్ణ, బిజిలి రాజు, అమీన్పూర్ గ్రామ పెద్దలు, ఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, కొల్లూరు యాదగిరి, హరినాథ్, స్థానిక ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వాణీ ప్రసాద్.**






సంగారెడ్డి, అక్టోబర్ 13 మనం న్యూస్ ప్రతినిధి : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అన్ని జిల్లాలలో ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బతుకమ్మ పాటల ద్వారా సూపర్ ఎల్నినో ప్రభావాలు, వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, జిల్లాల్లో చేపట్టిన పర్యాటక అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

మంగళవారం హైదరాబాద్ నుంచి సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో బతుకమ్మ వేడుకల నిర్వహణ, పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతి, నిధుల సమీకరణ, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లపై ఆమె సమీక్షించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా వాణీ ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణాల్లో బతుకమ్మ వేడుకలను ఆహ్లాదకరమైన వాతావరణంలో, ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించడంతో పాటు, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ప్రజలకు ఉపయోగపడే సందేశాలతో పాటలు రూపొందించేలా మహిళా సంఘాలు, యువతను ప్రోత్సహించాలని తెలిపారు.

రాష్ట్రవ్యాప్తంగా 56 పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టులను సంబంధిత జిల్లాలకు బదిలీ చేసినట్లు ఆమె తెలిపారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ప్రాజెక్టుల వివరాలను పరిశీలించి, వాటి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి, సమగ్ర ప్రణాళిక రూపొందించడంతో పాటు సంబంధిత వివరాలతో ప్రజెంటేషన్ సిద్ధం చేయాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో బతుకమ్మ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వేడుకలు జరిగే ప్రదేశాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ దీపాలు, భద్రత తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో అడిషనల్ కలెక్టర్ పాండు, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు, డీఆర్డీఓ ఏపీడీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

---



## తుల్జాపూర్ భవానీ మాతను దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్ బృందం

**- అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు**

**- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పలువురు నాయకులు**



పటాన్చెరు, అక్టోబర్ 13 (మనం న్యూస్): మహారాష్ట్రలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తుల్జాపూర్ శ్రీ తుల్జా భవానీ మాత ఆలయాన్ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) బృందం మంగళవారం దర్శించుకుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డితో పాటు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పలువురు నాయకులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. పటాన్చెరు నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ మేలు జరగాలని, నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు నాలకంటి యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పీటీసీ గంగుల సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు నందారం నరసింహ గౌడ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, మిద్దెల సుధాకర్ గౌడ్, రాజన్ సింగ్, శివారెడ్డి, బండి శంకర్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి గట్కా పోటీల్లో సిద్దిపేట క్రీడాకారుల సత్తా

**- జాతీయస్థాయి ఖిఎఊఐ గట్కా పోటీలకు సుద్దాల హిమజ, ఎల్. భరత్ ఎంపిక**

**క్రీడాకారుల విజయంపై హర్షం వ్యక్తం చేసిన క్రీడా ప్రముఖులు - గట్కా అభివృద్ధికి మోతుకు నరేష్ కుమార్ కృషి ప్రశంసనీయం**




మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 13: సిద్దిపేట: క్రీడారంగంలో సిద్దిపేట జిల్లా క్రీడాకారులు మరోసారి తమ ప్రతిభను చాటుకున్నారు. ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ఐ (ఖిఎఊఐ-ఖిఛిజీ౹ాజూ ఎ్చఝ్ఛట ఊ్ఛఛీ్ఛట్టబజీ్ొ ౹ాజ ఋఛీజ్ఛీ) గట్కా పోటీల్లో సిద్దిపేటకు చెందిన సుద్దాల హిమజ, ఎల్. భరత్ అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయిలో ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయికి అర్హత సాధించడం పట్ల జిల్లా క్రీడా వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. వీరి విజయం సిద్దిపేట జిల్లాకు గర్వకారణంగా నిలిచింది.

విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతోపాటు గట్కా క్రీడను జిల్లావ్యాప్తంగా విస్తరించేందుకు గట్కా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మోతుకు నరేష్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారు. క్రీడాకారులకు శిక్షణ అందిస్తూ, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి ఉన్నతస్థాయి పోటీల్లో రాణించేలా ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో సిద్దిపేటకు చెందిన ఇద్దరు క్రీడాకారులు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆయన కృషికి నిదర్శనంగా నిలుస్తోంది.




ఈ సందర్భంగా ఎస్జీఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి గట్కా పోటీల్లో సత్తా చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సుద్దాల హిమజ, ఎల్. భరత్లను అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించడం అభినందనీయమని పేర్కొన్నారు. గట్కా క్రీడను సిద్దిపేట జిల్లాలో అభివృద్ధి చేస్తూ, క్రీడాకారులను రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలకు సిద్ధం చేయడంలో మోతుకు నరేష్ కుమార్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. క్రీడాకారులకు సరైన శిక్షణ, ప్రోత్సాహం అందిస్తే వారు మరిన్ని విజయాలు సాధించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు సుద్దాల హిమజ, ఎల్. భరత్లు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగి జాతీయస్థాయిలోనూ అద్భుత ప్రతిభ కనబరచాలని పలువురు ఆకాంక్షించారు. పోటీల్లో విజయం సాధించి సిద్దిపేట జిల్లాకు, తమ విద్యాసంస్థలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. వీరి విజయాలు జిల్లాలోని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, గట్కా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట ప్రధాన కార్యదర్శి మోతుకు నరేష్ కుమార్, రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, ప్రభుత్వ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు (పీఈటీలు), తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

జాతీయస్థాయిలోనూ సిద్దిపేట కీర్తిపతాకాన్ని ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ, క్రీడాకారులకు గట్కా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ సిద్దిపేట శుభాకాంక్షలు తెలిపింది.

# ఓటు చోరీ ఆరోపణలపై ప్రధాని స్పందించాలి

**హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలి**

**గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలి**

**చాడ వెంకటరెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే, సీపీఐ సీనియర్ నేత**



హుస్నాబాద్, రిపోర్టర్ : అక్టోబర్ 13, మనం న్యూస్: దేశంలో ఓటు చోరీకి సంబంధించిన ఆరోపణలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించాలని సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కోరారు. మంగళవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్లోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఓటు చోరీ అంశంపై ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్పై వస్తున్న విమర్శల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం స్పందించాలని చాడ వెంకటరెడ్డి అన్నారు. ఈ అంశంపై వివిధ వర్గాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయని పేర్కొంటూ, సంబంధిత ఆరోపణలపై సమగ్రంగా స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.

## మూడు మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలి

హుస్నాబాద్, కోహెడ, అక్కన్నపేట మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలని చాడ వెంకటరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గతంలో పీసీసీ అధ్యక్షుడి హోదాలో హుస్నాబాద్కు పాదయాత్రగా వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఈ మేరకు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. హామీ ఇచ్చి మూడేళ్లు గడుస్తున్నప్పటికీ నిర్ణయం అమలులోకి రాలేదని పేర్కొన్నారు. సంబంధిత మండలాలను కరీంనగర్ జిల్లాలో కలిపే ప్రక్రియను ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

గతంలో ఈ అంశాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆశించిన నిర్ణయం వెలువడలేదని చాడ వెంకటరెడ్డి తెలిపారు.

## గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

హుస్నాబాద్ ప్రాంత రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు ప్రజలకు తాగునీరు అందించేందుకు గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

2007లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఈ ప్రాజెక్టుల పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. గండిపల్లి ప్రాజెక్టు పనులు సుమారు 40 శాతం మాత్రమే పూర్తయ్యాయని పేర్కొంటూ, మిగిలిన పనుల పురోగతిపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.

ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రకటనలు చేయడంతో పాటు, అవసరమైన నిధులను కేటాయించి పనులను వేగవంతం చేయాలని సూచించారు. హుస్నాబాద్ ప్రాంతంలో తాగు, సాగునీటి సమస్యల పరిష్కారానికి సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలు చేపడతామని తెలిపారు.

## ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఆర్టీసీ కార్మిక సంఘాల ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్కు విజయం సాధించిన కార్మికులకు చాడ వెంకటరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల సమస్యలు, హక్కులు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

కార్మికుల సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే సీపీఐ తరఫున వారి పక్షాన పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## ప్రజా సమస్యలపై పోరాటం

రాష్ట్రంలో ప్రజా పాలన, ప్రభుత్వ విధానాలను పరిశీలిస్తున్నామని చాడ వెంకటరెడ్డి అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సీపీఐ త్వరలో కార్యాచరణ రూపొందించి పోరాటాలు చేపడుతుందని వెల్లడించారు.

విలేఖరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి, హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, హుస్నాబాద్ నియోజకవర్గ సిపిఐ కన్వీనర్ జాగీర్ సత్య నారాయణ, భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, సిపిఐ మండల సహాయ కార్యదర్శి పొదిల కుమారస్వామి, సిపిఐ మండల నాయకులు పిట్టల మెగిలయ్య, ఎనగందుల లక్ష్మినారాయణ, పిట్టల ప్రసాద్,అయి లేని మల్లారెడ్డి, పిట్టల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆదరణకు నోచుకోని బస్ షెల్టర్

హత్నూర (మనం న్యూస్) అక్టోబర్ 13: మండలంలోని వడ్డేపల్లి - కోనంపేట బస్ షెల్టర్ ఆదరణకు నోచుకోక శిథిలావస్థ దశకు చేరుకుంటోంది. ఈ రెండు గ్రామాల ప్రజలతోపాటు పరిసర ప్రాంత గ్రామాలైన ఎల్లమ్మగూడ, కోడిప్యాక, రెళ్ల గూడ, నాగారం, షేర్ఖాన్ పల్లి తదితర గ్రామాల ప్రజలు పటాన్ చెరువు, సంగారెడ్డి, నర్సాపూర్ జోగిపేట ప్రధాన పట్టణాలకు వెళ్లేందుకు ఈ బస్ షెల్టర్ గతంలో ఎంతో ఉపయోగపడినప్పటికీ, వాహన వినియోగరంగం దినదినాభివృద్ధి చెందుతున్న దృష్ట్యా రోజు రోజుకు నిరాదరణకు గురై అందవికారంగా దర్శనమిస్తుంది. చుట్టూ పొదలు పెరిగి, చెత్తాచెదారం తో మురికి కూపంగా తయారయింది. శివారు సరిహద్దుల్లో ఉన్న ఈ బస్ షెల్టర్ ఉండటం కూడా వడ్డేపల్లి, కోనంపేట గ్రామ పంచాయతీలు పట్టించు కోవడం లేదన్న విమర్శలు ప్రయాణికుల నుంచి వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ పాలక వర్గాలు లేదా యువజన సంఘ నేతలు వెంటనే స్పందించి ఈ బస్ షెల్టర్ రూపు రేఖలు మార్చి వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

# షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన జిరాక్స్ షాపు

**భారీగా నష్టపోయిన షాపు యజమానురాలు.**

**జీవనాధారం కోల్పోయానని బాధితురాలు ఆవేదన.**





గుమ్మడిదల ( మనం న్యూస్) అక్టోబర్ 13 : గుమ్మడిదల మున్సిపల్ కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో అగ్ని ప్రమాదం సంభవించి కంప్యూటర్లు, జిరాక్స్ మిషన్లు ఒక ప్రైవేటు జిరాక్స్ సెంటర్లో దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. బాధితురాలు ద్వాప. స్వాతి సమాచారం మేరకు సుమారు 5 లక్షల రూపాయల వరకు నష్టం జరిగి ఉండవచ్చని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలని ఆమె కోరారు.

# పాదయాత్రకు పయనమైన భవాని భక్తులు

హత్నూర (మనం న్యూస్) అక్టోబర్ 13: మండలంలోని సాదుల్లానగర్ గ్రామ భవానీ దీక్షా మాలాదారులు మంగళవారం నాడు మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్ పల్లి ఏడుపాయల పుణ్య క్షేత్రం భవాని మాతా దర్శనానికి పాదయాత్రగా బయలుదేరారు.పాదయాత్రలో వి.నవీన్,పి.అనిల్,వి.మహేష్.శ్రీనాథ్,పవన్,హరీష్, బి.ప్రవీణ్, కె.నరేష్ గౌడ్,ఎం.శివ తేజ,పి.శివ సాయి,పి. విలోహిత్,వి.నరేష్,సుశాంత్ లు ఉన్నారు.



# వార్తలు రాసే కలం వెనుక కన్నీటి కథ

## అందరి కష్టాలను అక్షరాల్లో ఆవిష్కరించే విలేకరి జీవితంలో దాగున్న వేదన ఎవరికీ కనిపించదు



మనం న్యూస్ - సిద్దిపేట రిపోర్టర్ అక్టోబర్ 13: ప్రజల సమస్యలను ప్రపంచానికి పరిచయం చేసే కలం అది... అన్యాయంపై అక్షర యుద్ధం చేసే ఆయుధం అది... పేదవాడి కన్నీటిని వార్తగా మార్చి, బాధితుడి గొంతుకకు బలమిచ్చే శక్తి అది... కానీ ఆ కలం పట్టుకున్న చేతి వెనుక ఎన్ని కష్టాలు ఉన్నాయో, ఆ అక్షరాల వెనుక ఎన్ని కన్నీటి చుక్కలు దాగి ఉన్నాయో తెలుసుకునే వారు మాత్రం చాలా తక్కువ!

### అతడే ఒక వార్తా విలేకరి

సమాజంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా ముందుగా అక్కడికి చేరుకోవాల్సింది అతడే. ఎండైనా, వానైనా, చలైనా... పగలైనా, రాత్రైనా... సమయం సందర్భం లేకుండా పరుగులు తీయాల్సింది అతడే. ఎవరో ఒకరు ఇచ్చిన సమాచారం ఆధారంగా సంఘటన స్థలానికి చేరుకుని, నిజానిజాలు తెలుసుకుని, ప్రజలకు సమాచారం అందించేందుకు గంటల తరబడి నిరీక్షించాల్సింది అతడే.

ఒక రాజకీయ నాయకుడి కార్యక్రమం ఉందంటే గంటల ముందే అక్కడికి చేరుకుంటాడు. నాయకులు వచ్చే వరకు ఎదురుచూస్తాడు. కార్యక్రమం ప్రారంభమయ్యే వరకు ఓపికగా నిలబడతాడు. కార్యక్రమం ముగిసిన తర్వాత ముఖ్యమైన విషయాలను సేకరించి, ఫొటోలు తీసి, వీడియోలు రూపొందించి, వార్త రాసి, ప్రజలకు చేరవేసే వరకు అతడికి విశ్రాంతి ఉండదు.

కానీ ఆ వార్తలో ఎవరి పేరు ప్రముఖంగా కనిపిస్తుంది? ఎవరి ఫొటో ప్రచురితమవుతుంది? ఎవరి ప్రసంగం ప్రజలకు చేరుతుంది? నాయకులది! ప్రజాప్రతినిధులది! అధికారులది! విద్యార్థి నాయకులది!

మరి ఆ వార్తను ప్రజల ముందుకు తీసుకొచ్చిన విలేకరి పేరు ఎక్కడుంది? అతడి శ్రమకు గుర్తింపు ఎక్కడుంది? అతడి కష్టానికి గౌరవం ఎక్కడుంది?

### అందరినీ వార్తల్లో నిలిపే విలేకరి జీవితమే ఎందుకు వార్త కావడం లేదు?

ఒక నాయకుడి విజయాన్ని అక్షరాల్లో అందంగా చిత్రించే విలేకరి, తన జీవితంలో ఎదుర్కొంటున్న ఓటములను మాత్రం ఎవరికీ చెప్పుకోలేడు. ప్రజల సమస్యలపై ప్రశ్నలు సంధించే అతడు, తన సమస్యలను మాత్రం తనలోనే దాచుకుంటాడు. సమాజంలోని బాధితుల కన్నీళ్లను కెమెరాలో బంధించే అతడు, తన కళ్లలో తిరిగే కన్నీళ్లను మాత్రం ఎవరికీ కనిపించనివ్వడు.

కార్యక్రమానికి వెళ్లడానికి పెట్రోల్ ఖర్చు కావాలి. వార్తను పంపడానికి ఇంటర్నెట్ కావాలి. వార్తా సేకరణకు ఫోన్ కావాలి. ఫొటోలు, వీడియోల కోసం పరికరాలు కావాలి. వీటన్నింటికీ డబ్బు కావాలి. కానీ ప్రతి విలేకరికి అందుకు తగిన ఆదాయం ఉంటుందా? నెలనెలా గౌరవప్రదమైన పారితోషికం అందుతుందా? కుటుంబ అవసరాలు తీర్చుకునేంత సంపాదన ఉంటుందా?

### చాలామంది విలేకరుల జీవితాల్లో సమాధానం ఒక్కటే... కష్టమే ఎక్కువ, ఆదాయం తక్కువ

ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులకు ఎన్నో ఆశలు చూపిస్తాడు. పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని కలలు కంటాడు. తల్లిదండ్రులకు అండగా నిలవాలని కోరుకుంటాడు. కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలని తపిస్తాడు. కానీ రోజంతా వార్తల కోసం తిరిగి ఇంటికి చేరుకునే సరికి చేతిలో డబ్బు లేకపోయినా, మరుసటి రోజు వార్తల కోసం మళ్లీ బయలుదేరక తప్పదు.

ఎందుకంటే అతడికి అది కేవలం వృత్తి మాత్రమే కాదు... సమాజం పట్ల ఒక బాధ్యత. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాలనే తపన. అన్యాయాన్ని ప్రశ్నించాలనే ఆరాటం. తన కలం ద్వారా ఏదో ఒక మార్పు తీసుకురావాలనే ఆశ!

### కానీ ఆ ఆశల మధ్యే ఎన్నో అవమానాలు ఎదురవుతాయి

కార్యక్రమానికి ఆహ్వానిస్తారు. వార్త రాయమంటారు. తమ ఫొటో బాగా రావాలని కోరుకుంటారు. తమ పేరుకు ప్రాధాన్యత ఇవ్వాలని చెబుతారు. వార్త ప్రచురితమైన తర్వాత కొందరు అభినందిస్తారు. మరికొందరు కనీసం స్పందించరు. ఇంకొందరు తమకు అనుకూలంగా వార్త రాకపోతే ప్రశ్నిస్తారు.

అవసరం ఉన్నప్పుడు విలేకరి గుర్తుకొస్తాడు. ప్రచారం కావాలనుకున్నప్పుడు ఫోన్ చేస్తారు. తమ కార్యక్రమానికి ప్రజల్లో గుర్తింపు రావాలనుకున్నప్పుడు ఆహ్వానిస్తారు. కానీ ఆ విలేకరి జీవితంలో ఏదైనా కష్టం వచ్చినప్పుడు, అనారోగ్యం పాలైనప్పుడు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అతడిని పలకరించే వారు ఎంతమంది?

### ప్రచారం అవసరమైనప్పుడు విలేకరి దేవుడు... ప్రశ్నించినప్పుడు విలన్

ఇది ప్రతి ఒక్కరికీ వర్తించే మాట కాకపోయినా, ఎంతోమంది విలేకరులు ఎదుర్కొంటున్న చేదు వాస్తవం.

మరోవైపు, వార్తల్లో కనిపించే నాయకుల మధ్య పోటీ కూడా విలేకరికి మరో పరీక్షగా మారుతుంది. ఎవరి వార్త పెద్దగా వచ్చింది? ఎవరి ఫొటో ముందు ప్రచురితమైంది? ఎవరి పేరు ఎక్కువగా కనిపించింది? అంటూ ప్రశ్నలు ఎదురవుతాయి. వార్తా విలువ కంటే వ్యక్తిగత ప్రచారానికే ప్రాధాన్యత ఇవ్వాలని ఒత్తిళ్లు వస్తాయి.

అయినా విలేకరి తన కలాన్ని వదులుకోలేడు. ఎందుకంటే ఆ కలం వెనుక ఒక కుటుంబం ఉంది. ఆ కుటుంబం వెనుక ఎన్నో ఆశలు ఉన్నాయి. ఆ ఆశల వెనుక ఒక మనిషి పడుతున్న మౌన పోరాటం ఉంది.

### ఒక్కసారి ఆలోచించండి..

ఒక ప్రమాదం జరిగితే అక్కడికి పరుగెత్తేది ఎవరు? ఒక పేదవాడికి అన్యాయం జరిగితే అతడి గోడును బయటపెట్టేది ఎవరు? ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందకపోతే ప్రశ్నించేది ఎవరు? గ్రామంలో రోడ్డు లేకపోయినా, ఆసుపత్రిలో వైద్యం అందకపోయినా, పాఠశాలలో సమస్యలు ఉన్నా వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లేది ఎవరు?

### ఆ పనుల్లో వార్తా విలేకరి పాత్ర ఎంతో కీలకం

కానీ ఆ వార్త రాసిన తర్వాత తన ఇంట్లో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి అతడు ఎవరిని ఆశ్రయించాలి? తన పిల్లల చదువుల కోసం డబ్బు ఎక్కడి నుంచి తీసుకురావాలి? తన కుటుంబానికి అవసరమైన ఖర్చులను ఎలా భరించాలి? అనారోగ్యంతో ఉన్నప్పుడు తనకు అండగా ఎవరు నిలవాలి?

### ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతుక్కుంటూనే అతడి జీవితం సాగిపోతుంది

అతడు రాసే వార్తల్లో ఇతరుల విజయాలు ఉంటాయి. అతడు తీసే ఫొటోల్లో ఇతరుల చిరునవ్వులు ఉంటాయి. అతడు రూపొందించే వీడియోల్లో ఇతరుల ప్రసంగాలు ఉంటాయి. కానీ అతడి వ్యక్తిగత జీవితంలో మాత్రం నిశ్శబ్దం ఉంటుంది. తన బాధను చెప్పుకోవడానికి సమయం ఉండదు. తన కన్నీళ్లను తుడిచే చేయి కోసం ఎదురుచూసే పరిస్థితి వస్తుంది.

అయినా మరుసటి రోజు ఉదయం మళ్లీ అదే ఉత్సాహంతో కెమెరా తీసుకుంటాడు. నోటుపుస్తకం పట్టుకుంటాడు. ఫోన్ను సిద్ధం చేసుకుంటాడు. మరో వార్త కోసం బయలుదేరుతాడు.

### ఎందుకంటే ప్రపంచానికి వార్తలు ఆగకూడదు. ప్రజల గొంతుక మూగబోకూడదు. నిజం వెలుగులోకి రావాలి

కానీ ఈ ప్రయాణంలో ఒక విషయాన్ని సమాజం గుర్తుంచుకోవాలి. విలేకరి కూడా ఒక మనిషే. అతడికి కూడా కుటుంబం ఉంటుంది. బాధ్యతలు ఉంటాయి. ఆశలు ఉంటాయి. ఆర్థిక అవసరాలు ఉంటాయి. గౌరవంగా బతకాలనే కోరిక ఉంటుంది.

విలేకరిని కేవలం వార్తలు రాసే వ్యక్తిగా చూడకండి. ప్రజలకు, పాలకులకు మధ్య వారధిగా నిలిచే వ్యక్తిగా గుర్తించండి. అతడి శ్రమను గౌరవించండి. అతడి వృత్తిపరమైన స్వాతంత్ర్యాన్ని గౌరవించండి. సాధ్యమైనంత వరకు అతడికి తగిన పారితోషికం, భద్రత, గౌరవం అందేలా వ్యవస్థలు మారాలి.

ఎందుకంటే ఒక విలేకరి కలం ఆగిపోతే, ఒక వార్త మాత్రమే ఆగిపోదు. ఒక పేదవాడి గోడు వెలుగులోకి రాకపోవచ్చు. ఒక అన్యాయం ప్రశ్నించబడకపోవచ్చు. ఒక సమస్య పరిష్కారం కోసం ఎదురుచూస్తూనే ఉండిపోవచ్చు.

### అందుకే... విలేకరి కలాన్ని మాత్రమే చూడకండి. ఆ కలం పట్టుకున్న చేతి కష్టాన్ని కూడా చూడండి

అతడు రాసిన వార్తను చదివి ముందుకు వెళ్లిపోకండి. ఆ వార్త వెనుక అతడు పడిన శ్రమను గుర్తించండి. అతడి అక్షరాల్లో కనిపించే సమాజాన్ని మాత్రమే కాకుండా, ఆ అక్షరాల వెనుక దాగి ఉన్న మనిషిని కూడా అర్థం చేసుకోండి.

ఎందుకంటే...

అతడు ఇతరుల కన్నీళ్లను వార్తగా రాస్తాడు... కానీ తన కన్నీళ్లకు మాత్రం శీర్షిక పెట్టుకోలేడు!

అతడు అందరి జీవితాల్లో వెలుగులు నింపే వార్తలు రాస్తాడు... కానీ తన ఇంట్లో చీకట్లు తొలగించుకోవడానికి నిశ్శబ్దంగా పోరాడుతుంటాడు!

అతడి కలం నుంచి వచ్చే ప్రతి అక్షరం వెనుక ఒక బాధ్యత ఉంటుంది... కొన్నిసార్లు ఒక త్యాగం ఉంటుంది... మరెన్నోసార్లు ఎవరికీ కనిపించని కన్నీటి కథ ఉంటుంది!

సమాజానికి వార్తలు అందించే ప్రతి వార్తా విలేకరికి అంకితం

**లింగాల బాబు**

మనం తెలుగు దినపత్రిక
రిపోర్టర్ సిద్దిపేట జిల్లా

# ఆలయాల్లో చోరీకి పాల్పడిన దొంగలు అరెస్టు రిమాండ్

గజ్వేల్ అక్టోబర్ 13 మనం న్యూస్: ఆలయాలలో చోరీకి పాల్పడిన దొంగలను అరెస్టు చేసి పేమెంట్ కు తరలించిన సంఘటన గజ్వేల్ నియోజకవర్గం లోని మార్కూక్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే తునికి కాల్సాకు వలస వచ్చిన నరసగళ్ళ నాగరాజు ముగ్గుల మల్లేశం లు ఈనెల 3 మరియు 10వ తేదీలలో ఆలయాల్లో చోరీ నిర్వహించడం జరిగింది. మూడో తేదీన పాములపర్తి లోని ఎల్లమ్మ ఆలయంలో చోరీ నిర్వహించగా పదో తేదీన గజ్వేల్ పట్టణంలోని సంతోషిమాత ఆలయంలో చోరీని నిర్వహించడం జరిగింది. ఈ ఆలయాల్లో హనుమాన్ ఆంజనేయ ఉత్సవిగ్రంతోపాటు మంగళ సూత్రాలు నూనె డబ్బాను దొంగిలించడం జరిగింది. ఈ విషయంలో పోలీసులు విస్తృతంగా తనిఖీ నిర్వహించి క్షుణ్ణంగా పరిశీలించగా గతంలో కూడా వీరిద్దరూ ఏటీఎంలపై చోరీ నిర్వహించడంతోపాటు తదితర చోరీలకు పాల్పడ్డట్టు గమనించి వారిని విచారించగా ఇటీవల ఆలయాలలో చోళీ చేసే సామాజితో పాటు బైకు కూడా స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించడం జరిగింది.





దొంగలను పట్టుకున్నందుకు సిద్దిపేట సిపి పోలీసుల అభినయించడం జరిగింది. దొంగలను రిమాండ్ కు తరలించడం జరిగిందని గజ్వేల్ రూరల్ సిఐ రవిరాజు మర్కుక్ ఎస్ఐ హైమద్ అలీలు తెలిపారు.

# గోనెమ్మబస్తీలో అన్నప్రసాద వితరణ



పటాన్‌చెరు, అక్టోబర్ 13(మనం న్యూస్): పటాన్ చెరు గోనెమ్మ బస్తీలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. స్థానిక గోనెమ్మ యూత్ జూనియర్ బాయ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం అన్నప్రసాద వితరణ జరిగింది. శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మూడవరోజు అన్నపూర్ణాదేవి అవతారాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. పలు కాలనీల ప్రజలు , స్థానిక ప్రజాప్రతినిధులు , మున్నూరు కాపు సంఘం కుల బాంధవులు ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ జరిపారు.



# బోరంచ నల్లపోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి - డిప్యూటీ కలెక్టర్

మనూర్ అక్టోబర్ 13(మనం న్యూస్): సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండలం బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున వెలసిన ప్రసిద్ధ శ్రీ నల్లపోచమ్మ అమ్మవారిని మంగళవారం మనూర్ డిప్యూటీ కలెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ ప్రతిభ శేఖర్ దర్శించుకున్నారు.

ఆమె వెంట తహసీల్దార్ విష్ణు సాగర్, డిప్యూటీ తహసీల్దార్ ఆదర్శ్ కుమార్ ఉన్నారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్ధు స్వామి, నాగేష్ స్వామి, ప్రవీణ్ స్వామి అమ్మవారి నైవేద్యాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డిప్యూటీ కలెక్టర్ ప్రతిభ శేఖర్ను శాలువాతో సత్కరించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మండల ప్రజలతో పాటు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.



# బీరంగూడలో వైభవంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**- శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**- దర్శించుకున్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్**

అమీన్ పూర్, అక్టోబర్ 13 (మనం న్యూస్) : దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బీరంగూడ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో దుర్గామాత అమ్మవారి పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారిని సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది.

# సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీపై విచారణ జరపాలి

**కర్ణకంటి నరేష్ డిమాండ్**

**బీజేవైఎం నాయకుడు**



అక్కన్నపేట, రిపోర్టర్:అక్టోబర్ 13, మనం న్యూస్: సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పొందిన లబ్ధిదారుల జాబితాను బహిర్గతం చేసి, పంపిణీపై సమగ్ర విచారణ జరపాలని బీజేవైఎం నాయకుడు కర్ణకంటి నరేష్ డిమాండ్ చేశారు. మండలంలో కొందరు సబ్సిడీ విత్తనాలను పక్కదారి పట్టిస్తూ బ్లాక్ మార్కెట్కు తరలిస్తున్నారని, మరికొందరు ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. అర్హులైన రైతులకు విత్తనాలు అందకుండా పోతున్నాయని పేర్కొన్నారు. విత్తనాలు పొందిన రైతుల వివరాలు, ఒక్కొక్కరికి పంపిణీ చేసిన బ్యాగుల సంఖ్య, సాగు చేస్తున్న భూమి విస్తీర్ణంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టాలని నరేష్ కోరారు. అనర్హులకు విత్తనాలు పంపిణీ చేసినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై అర్హులైన రైతులతో కలిసి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని, రైతులకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు కొనసాగిస్తామన్నారు.



# కోతుల నుండి తమను రక్షించాలని మున్సిపల్ కార్యాలయానికి వెళ్లారు చిన్న పిల్లలు

హుస్నాబాద్, రిపోర్టర్: అక్టోబర్ 13, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని టీచర్స్ కాలనీ లో ఉంటున్న చిన్నపిల్లలు తమను కోతుల నుండి కాపాడాలని మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నారు. తాము ఇంట్లో నుండి బయటికి వెళ్దామంటే కోతులు తమపై దాడి చేస్తున్నాయని, స్కూళ్లకు వెళ్తుంటే స్కూల్ బ్యాగ్ ను చూసి తమ వెంట పడుతున్నాయని, దసరా సెలవుల్లో కూడా బయటకు వచ్చి ఆడుకోలేకపోతున్నామని, నడుచుకుంటూ వెళ్తుంటే తమపై దాడులు చేస్తున్నాయని, కాలనీలో ఉన్న కోతులను వెంటనే పట్టించాలని హుస్నాబాద్ మున్సిపల్ అధికారులకు వినతి పత్రాన్ని సమర్పించారు టీచర్స్ కాలనీ పిల్లలు. పట్టణంలోని టీచర్స్ కాలనీలో చిన్న పిల్లలు ఆధ్వర్యంలో హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం ఇన్ వార్డ్ లో సెక్షన్ అధికారి గడిపే ప్రశాంత్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పూదారి రిషికేష్ రోహన్,జక్కని రోహిత్, హర్షి త్, మోర అశ్విత్, శ్రీనిధి రిషిక, మధుమిత, మన్విత, కాలనీవాసులు ఐలేని మల్లికార్జున్ రెడ్డి, పూదరి సంపత్ గౌడ్, సత్యనారాయణ, సంజయ్, తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఆదర్శ్ రెడ్డి





**– ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానం**

రామచంద్రాపురం అక్టోబర్ 13 (మనం న్యూస్) : రామచంద్రాపురం డివిజన్లోని రాయసముద్రం చెరువు సమీపంలోని పోచమ్మ ఆలయంలో నిర్వహించిన శరన్నవరాత్రి ఉత్సవాల్లో పటాన్చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి ఆదర్శ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొని, అన్నదాన కార్యక్రమంలో భక్తులకు సేవలందించారు.

ఈ కార్యక్రమంలో రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాధ్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పరమేశ్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, మురళి, జానీ, కుమార్, అప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# దోమడుగులో అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు







**అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి.**

**మాజీ ఎంపీటీసీ : గోవర్ధన్ గౌడ్.**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) అక్టోబర్ 13 : గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని దోమడుగు గ్రామంలో మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రతిరోజు అన్నదానం నిర్వహిస్తూ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ 2010 వ సంవత్సరము నుండి దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం అమ్మవారిని ప్రతిష్ఠించి తొమ్మిది రోజులపాటు ప్రత్యేక పూజలు చేస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన పేర్కొన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి ఏటా ఉత్సవాలను కొనసాగించడం ద్వారా దోమడుగు గ్రామంలో దేవీ నవరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంబాపూర్ బోనాల ఉత్సవాలకి సిజిఆర్‌కి ఆహ్వానం

గుమ్మడిదల( మనం న్యూస్ ) అక్టోబర్ 13 : గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామంలో ఈ నెల 15వ తేదీ గురువారం నాడు జరగనున్న పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని మంబాపూర్ గ్రామస్తులు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు,

సి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చిమ్ముల. గోవర్ధన్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీస్సులు మెండుగా ఉండాలని మంబాపూర్ గ్రామంలోని ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.



# తెలంగాణ తొలి స్పీకర్ సిరికొండకు జన్మదిన శుభాకాంక్షలు

**– మధుసూదనాచారిని సత్కరించిన కంజర్ల కృష్ణమూర్తి చారి**



పటాన్ చెరు, అక్టోబర్ 13 (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదినం సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి చారి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో, ప్రజాసేవలో సిరికొండ మధుసూదనాచారి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విశ్వకర్మ సమాజానికి గర్వకారణంగా నిలిచిన ఆయన మరెన్నో పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని కంజర్ల కృష్ణమూర్తి చారి ఈ సందర్భంగా కోరారు.



# దుర్గమ్మ అమ్మవారి కృపా కటాక్షాలు అందరిపై ఉండాలి

**గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ : చిన్న పాపని. కుమార్ గౌడ్.**

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ : చిమ్ముల. గోవర్ధన్ రెడ్డి.**

గుమ్మడిదల ( మనం న్యూస్ ) అక్టోబర్ 13 : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి బొంతపల్లిలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ అమ్మవారిని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్న పాపని. కుమార్ గౌడ్ మరియు బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు, సి జి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చిమ్ముల. గోవర్ధన్ రెడ్డి లు వార్డు కౌన్సిలర్లు స్థానిక నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేకంగా పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని దుర్గమ్మ అమ్మవారిని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**బూరం అభినవ్, ప్రిన్సిపాల్, రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్**

నంగునూరు అక్టోబర్ 13 మనం న్యూస్ :- సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బూరం అభినవ్ అన్నారు. రాజగోపాలపేట లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లో మంగళవారం బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలను ప్రారంభించిన ప్రిన్సిపాల్ బూరం అభినవ్ మాట్లాడుతూ, ప్రకృతిని పూలతో పూజించే సంప్రదాయం తెలంగాణకు ప్రత్యేకమని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. మహిళా సిబ్బంది, విద్యార్థినులు కలిసి బతుకమ్మలను పేర్చారు. సంప్రదాయ బద్ధంగా వేడుకలను నిర్వహించి పండుగ విశిష్టతను చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు సయ్యద్ షాహబాజ్, పాతూరి శ్రీనివాస రెడ్డి, వై.రాజు, ఏవో రాజేశ్ మహిళా సిబ్బంది కవిత, జ్యోతి, దీపిక, మంజుల, వాణి, బాల మణి, లావణ్య, అనిత, విద్యార్థులు పాల్గొన్నారు.